యేసుక్రీస్తు అందరికీ ప్రభువు - అపొ॥

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY
CIRCULATED IN ANDHRA PRADESH

APTEL 09294/01/1/2006-\TC

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం | సంపుటి : 1 | సంచిక : 8 | ఎడిటర్ : వై. కనకరాజు | డిశంబర్ 1-15 | పేజీలు : 8 | వెల : రూ. 5/-

## మహోపకారి



**సామాజిక జీవన విధానంలో ఒకరికి ఒకరు ఉపకారపడుట అనేకసార్లు మనం చూస్తుంటాం, చేస్తుంటాం. అలా ఉపకారమందిం చుట మానవత్వం.**

**మనలో అనేకులు ఇతరులకు అనేకసార్లు ఉపకారమందిం చుటలో ముందుంటారు. వారి వారి స్థోమతను బట్టి ఉపకార ముంటుంది.**

ఉపకారాలు కూడా అనేక విధాలుగా ఉండవచ్చును. విద్య, వైద్య, వివాహము, మంచినీటి సరఫరా, వస్త్రాలు, భోజన, గృహ నిర్మాణాలు మొదలగు వాటికి కొందరు ఉపకారమందిస్తారు. మరికొందరు ఆధ్యాత్మికంగా దేవుని కార్యాలు జరిపించి, మానవులలో దేవునియందు భక్తి పెరుగుటకు కావలసిన అవసరాల నిమిత్తమై చేస్తారు. ఏదేమైనప్పటికిని ఉపకారమందించుటనేది గొప్ప విషయం. ఒకరిని బట్టి ఒకరు ప్రేరేపించబడి ఉపకారాలు చేయుట మానవత్వానికి పరాకాష్ట. అలాంటివారిని కూడా కొందరు విమర్శించుట మనకనేకసార్లు వినపడుతుంది. అటువంటి వారెవరైనను మనం చేయనిది వారు చేస్తున్నారని, దాని వలన అనేక కుటుంబాలు ఆదరించబడుతున్నాయని తెలుసుకుని వారు కూడా ఉపకారాలు చేయుట మొదలుపెడ్తే ఈ లోకంలో ఎవరికి లోటుంటుంది? ఆలోచించండి. సర్వ మానవ సౌభ్రాతృత్వం వెల్లివిరిస్తుంది.

అలా ఉపకారాలు చేసేవారందరిని మిగతావారు పిలుచుకునే ఆప్యాయతకు చిహ్నమైన పేరే పరోపకారి. వారు వారికొరకు, వారి కుటుంబాల కొరకు మాత్రమే కాకుండా పరిసర వాసులందరికిని ఉపకారపడి పరులకు ఉపకారం చేసెడివారుగా కీర్తించబడుచుండుట మనకనేక చోట్ల అగుపడును. మన ప్రాంతాల లోనే మన వీధులలోనే కొందరి గురించి వింటుంటాం. వీధిలో (ప్రాంతంలో) ఉన్న మిగతా వారి గురించి వినకపోవుటకు కారణాల నేకం, అందరికిని అన్నివిధములుగా కలిమి కలిగి ఉండలేరు. కానీ ఉన్నదాంట్లో కొంతైనా ఉపకారం చేయుట అలవాటు చేసుకుంటే మేలు. అలాగని కలిమి కలవారందరూ ఉపకారస్థులా అంటే అలాగనలేము. ఎవరి ఇష్టాలు వారివి కాబట్టి మనమెవరినీ అనుకొనరాదు. ఎలాగైతేనేమి అందరూ సుఖశాంతులతో జీవించాలని ప్రతివారును కోరుటే మానవత్వం. మానవత్వం వర్ధిల్లు ఏ ప్రాంతమైనా, జిల్లాయైనా, రాష్ట్రమైనా సుఖశాంతులతో వర్ధిల్లుతుంది. మనదేశం ఆ విధంగా వర్ధిల్లాలని, ప్రపంచ దేశాలన్ని అలాగుననే వర్ధిల్లాలని దేవుని ప్రార్థించుటలోనూ మన వంతుగా ఆ విధంగా జీవించుటకు ఇష్టపడుదాం.

ప్రియులారా!

ఇంతవరకూ మనం చేసిన, చేస్తున్న ఉపకారాల గురించి తెలుసుకున్నాం. ఇవన్నియు మనలో కొందరకు తెలిసేవుంటాయి. ఇటువంటి సహాయాలు చేస్తున్నవారు వారున్నంతకాలం చేస్తారు. పొందిన వారును జీవించి ఉన్నంతవరకే పొందగలరు. వారినే పరోపకారి అని పిలుచుకుంటే దేవుని నమ్మిన వారు (ఆస్తికులు) దేవునిని ఏమని పిలవాలి? ఒకసారి ఆలోచించండి! ఎందుకంటే దేవుడు మనందరం భూమిపై పడకముందే మనకవసరమైన సృష్టిని చేసినవాడు. ఈ సృష్టిలో నీరు, గాలి, చెట్లు, సూర్యచంద్ర నక్షత్రాలు, జీవులు ఏవి లేక పోయినను మానవ మనుగడ మనజాలదు. మన పుట్టుకకుముందే మనకివన్నియు అవసరమని తెలిసిన దేవుడెంత జ్ఞానియని మనమెంప్పుడైనా ఆలోచించామా? మనకవసరమని (ఆయనకు అవసరం లేదు) మనపై ప్రేమతో మన పుట్టుకకు ముందే సృష్టిని చేసిన దేవునికి మనపై ఎంతప్రేమ? మన పుట్టుకకుముందే ఉన్న సృష్టిని చేసి మనకిచ్చిన దేవుడు చేసినది ఉపకారమా? మహోపకారమా? ఆయన చేసినది మహోపకారమే సుమా!

మనకు తరతరాలుగా ఉపయోగపడే సృష్టి దేవుడు చేసిన మహోపకారాలలో ఒకటి. అంతటి దేవునిని ఎప్పుడైనా అంతటి ఘనమైనవాడిగా ఎంచుతున్నామా? ఘనపరుస్తున్నామా? ఆయనిచ్చిన వాటిలో రవ్వంత ఆయనకిస్తూ అదే పదివేలు అని తలచువారిగా ఉంటున్నామా?

(2లో...)

**మీ... మా...**
**క్రైస్తవనాడులో**
**చందాదారులుకండి**
**సువార్తకు**
**సహకరించండి**
**ఆధ్యాత్మిక మేలు**
**పొందండి**

## సేవకులు క్రీస్తును తెలుసుకున్నప్పటి మొదటి స్థితి...

## క్రీస్తునెరిగిన తరువాత ఇప్పటి పరిస్థితి..

చదవండి!

## క్రైస్తవులకు బైబిలే ప్రామాణికం

తెలుసుకోండి !!

## అనేక మినిస్ట్రీలు చేస్తున్నవి క్రీస్తు (బైబిలు)కు అనుకూలమా? వ్యతిరేకమా?

సంచలనాత్మక వివరణలు జనవరి ద్వితీయార్ధ 'క్రైస్తవనాడు' నుండి...

సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం - కీర్తన

# మహోపకారి



(మొదటి పేజీ తరువాయి...)

ఆయన చేసినది యావత్తూ మనకోసం సుమా! మరి ఆయన కేమి అవసరమని మనమాలోచిస్తే దేవుని జ్ఞానమని గ్రంథమని క్రైస్తవులు నమ్ము బైబిలును పరిశోధిస్తే క్రీస్తుకు పూర్వం సుమారు 500 సం॥లకు పూర్వమే మహారాజైన దావీదు నోట పలికిన దేవాత్మ ప్రేరణమాట...

*నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము. ఆయన చేసిన "ఉపకారములలో దేనిని మరువకుము"* (కీర్తన 103:1)

పై దేవుని మాటలో దేవుడు మననుండి కోరుకున్నదేమిటో కొంత తెలుస్తుంది.

*నా అంతరంగముననున్న సమస్తమా ఆయన పరిశుద్ధ నామమును సన్నుతించుము.*

(కీర్తన 103 :1)

మరికొంత ఈ వాక్యంలో తెలుస్తుంది. మన అంతరంగంలో ఏముంటుంది ప్రియులారా! అంతరంగంలోనే రకరకాల ఆలోచనలు, ఆవేదనలు, అక్రమాలు, అమానుషాలు, మొదలగు దుర్మార్గాలు మరియు తోటివారిని ప్రేమించాలనే సత్సంకల్పాలు పుడతాయి. అందువలన దేవుడు మనలను మన అంతరంగాలలో ఉన్నవాటితో ఆరాధించమన్నాడు. అంతరంగంలో చెడుంటే దేవుడు పరిశుద్ధుడు గనుక మనయందున్న చెడును తొలగించి ఆ చోట ఆయన తన పరిశుద్ధతను నింపును. మంచుంటే ఆ మంచిని అనేకులకు మేలుకరంగా విస్తరింపజేయును.

ఇందు విషయమై మానవులకు తన దైవత్వాన్ని బయలుపరచుకొనుటకు దేవుడు తన ప్రియకుమారునిగా ప్రభువైన యేసుక్రీస్తును ఈ లోకానికి పంపినట్లు బైబిలు సాక్ష్యమిస్తుంది.

*సత్యవంతుడైన వానిని (దేవునిని) ఎరుగవలెనని దేవుడు కుమారుడు (యేసుక్రీస్తు) వచ్చి మనకు వివేకమను గ్రహించియున్నాడని యెరుగుదము*

(1 యెహాను 5:20)

ప్రభువైన యేసుక్రీస్తు జీవించు కాలంలో దేవుని ఉన్నతత్వాన్ని, మహోపకారత్వాన్ని లోకానికి తెలియజేసినట్లు బైబిలునందు మనమనేక చోట్ల చూస్తాము. ఈ శరీరము నిష్ప్రయోజనమని ఆత్మయే మనలను జీవింపచేస్తుందని చెప్పినమాట ఆనాటినుండి నేటిదినాల వరకును ఆశ్చర్యమే. కాదనుటకు, ఆమాట తప్పనుటకును తగిన ఆధారం మనకు కనపబడదు. ఎందుకంటే ప్రతిమానవుడు చనిపోతున్నాడు. అంతవరకు అందరితో మాట్లాడినవాడు అర్థంతరంగా తన మాటలను ఆపివేస్తున్నాడు. అతని రూపంగల శవం అక్కడనే ఉంటుంది. కానీ అది మాట్లాడదు, కదలదు. ఎంతభద్రపరచిననూ తిరిగిలేవదు. మనమేమి చేసినను ఎందుకు నన్నిలా చేస్తున్నారని ప్రశ్నించదు. యేసుక్రీస్తు పలికినట్లు ఆ శరీరాన్ని జీవింపజేసే "ఆత్మ" ఇప్పుడందులో లేదు గనుక అదలా నిష్ప్రయోజనంగా ఉండిపోతుంది. అత్మ లేనియెడల శవం వారి వారెవరికిని ప్రయోజనం కానేరదు, అందును బట్టి మనం జీవించి ఉండగానే, మనలను బట్టి లోకాన్ని ఎంతో ప్రేమించిన దేవుని మహోపకారాన్ని తలచి, ఘనపరచవలసినవారము. దేవుని ఎలా ఆరాధించాలనే సత్యాన్ని కూడా ఆత్మనుగూర్చి, శరీరాన్నిగూర్చి బయలుపరచిన ప్రభువైన యేసుక్రీస్తు మాటలలోనే చూద్దాం...

*దేవుడు (మనందరకును తండ్రి) ఆత్మ గనుక ఆయనను ఆరాధించు వారు ఆత్మతోను, సత్యముతోను, ఆరాధింపవలెననెను. తనను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు.*

యెహాను 4:23,24

మన శరీరాలు భూమిపై చలింపజేయు ఆత్మ మనయందుండగానే ఆత్మతో, సత్యము (సత్యవంతుడైన దేవుని మాట) తోను దేవుని ఆరాధింపబద్ధులము. ఎందుకనగా అదే దేవుని వాక్యమైన బైబిలునందు మృతులును, మౌనస్థితిలోనికి దిగిపోవువారును యెహోవా స్తుతింపరు. కీర్తన 115:17 వ్రాయబడింది, జాగ్రత్తపడదాము. ఒకవేళ పాతాళములో దిగిన తరువాత అవకాశముంటుందా అని అనుకొనుటకు అవకాశమే లేదుసుమా!

*పాతాళమున నీకు స్తుతి కలుగదు, మృతి నీకు కృతజ్ఞాస్తుతి చెల్లింపదు. సమాధిలోనికి దిగువారు నీ సత్యమును (వాక్యము) ఆశ్రయించరు. సజీవులే గదా నిన్ను స్తుతించుదురు. ఈ దిన మున నేను సజీవుడనై నిన్ను స్తుతించుచున్నాను.*

(యెషయా 38:18,19)

పై దేవుని వాక్యం వలన మనకు తెలిసిందేమంటే ఈ లోకంలో జీవించియుండగానే దేవుని స్తుతింపబద్ధులము. దేవుడు మనందరి యెడల చేసిన మహోపకారములనుబట్టి ఆయనను మహోపకారిగా ఘనపరిచి స్తుతించుటకు అవకాశం ఇప్పుడే. సమయముండగానే ఆయనను మహోపకారిగా మనం ఘనపరస్తూ, అందరిచే మహోపకారిగా ఘనపరచినట్లు చేయుటకు మనవంతు ప్రయత్నం మనం చేయుట బైబిలు కలిగిన క్రైస్తవుల లక్ష్యం కావాలి. మీరలా ఉన్నారా? లేకుంటే...

*చేయుటకు నీ చేతికి వచ్చిన యే పనియైనను నీ శక్తిలోపము లేకుండా చేయుము. (భూమిపై) నీవు పోవు పాతాళమునందు పనియైనను ఉపాయమైనను తెలివియైనను, జ్ఞానమైనను లేదు.*

(ప్రసంగి 9:10)

ప్రియులారా పై దేవుని మాటను కూడా త్రోసివేసి, పాతాళంలో బోధలుంటాయి అని తప్పుగా మీకెవరైనా బోధిస్తే అది బైబిలు వ్యతిరేకమని గ్రహించుకోండి. ఇందు విషయమై మనకు ఆధారము గల మరియొక దేవునిమాట ప్రభువైన యేసుక్రీస్తు పలికినది చదివి గ్రహించుకుందాం.

*చేయుటకు నీవు (తండ్రియైన దేవుడు) నాకిచ్చిన పని నేను (యేసుక్రీస్తు) సంపూర్ణముగా నెరవేర్చి "భూమిమీద" నిన్ను (తండ్రియైన దేవునిని) మహిమ పరిచితిని.*

(యోహాను17: 4).

***మానవులందరకును "మహోపకారి"యైన దేవునిని, ఆయన ప్రియ కుమారుడైన యేసుక్రీస్తు (బైబిలు) ద్వారా మహిమపరుద్దాం. ఆమెన్ (అట్లవునుగాక).***

పరలోక రాజ్యము సమీపించియున్నది.

ఈ **ప్రేయర్ టవర్** మీ కోసమే...

సమస్యలతో సతమతమవుతున్న ప్రజల కోసం ప్రార్థించేందుకై ప్రభువు సాన్నిధ్యంలో మీ పక్షంగా విజ్ఞాపన చేయుటకై రూపొందించబడింది **ప్రార్థనగోపురం.**



పాస్టర్ : జి.విక్టర్ ఐజక్

(24 గంటలు ప్రార్థించెదరు)

**డోర్ నెం.12-5-64, న్యూకాలనీ, అనకాపల్లి, విశాఖ జిల్లా, సెల్: 9393118450**

## జరగబోవు కార్యక్రమాలు

**32వ ఆం.ప్ర. రాష్ట్ర మిషనరీ మహాసభలు & 42వ జాతీయ మిషనరీ మహాసభలు**

ఇండియన్ ఇవాంజిలికల్ మిషన్ ఆధ్వర్యంలో 2007 జనవరి 11 నుండి 14 వరకు, విశాఖపట్నంలోని టింపని స్కూల్, సిబిఎం కాంపౌండ్‌లో జరుగును. ముఖ్యప్రసంగీకులు : డా॥ రిచర్డ్ హోవెల్, డా॥ డీనోద్‌తంగ్

వివరాలకు : రెవ.పి.వి.ప్రసాద్, సెల్ : 9866132636

**యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించు...**

**క్రీస్తు రక్షణ సువార్త కూటములు**

**తేదీలు :** 2006 డిసెంబర్ 26, 27, 28

26-12-2006 మంగళవారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభ సభ

27-12-2006 బుధవారం ఉదయం 10 గం.&సాయంత్రం 6 గం.కు

28-12-2006 గురువారం ఉదయం 10 గం॥నుంచి మ.1గంట వరకు

**స్థలం :** యేసు అందరికీ ఉపకారి ప్రార్థనా మందిరం, అంబేద్కర్ ఎస్టేట్ కంచరపాలెం, విశాఖపట్నం

ముఖ్య ప్రసంగీకులు **డా. రెవ. కె. జాన్ పీటర్** (యు.పి.ఎఫ్ ఫౌండర్, ప్రెసిడెంట్)

**యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్**

**(యు.పి.ఎఫ్)**

ఫౌండర్ ప్రెసిడెంట్

**డా॥ కె.జాన్‌పీటర్** గారి

**అద్భుత ప్రసంగాలు**

**వరుసగా...**

**తదుపరి సంచికల్లో**

**'క్రైస్తవనాడు' ప్రత్యేకం**

## శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల క్రైస్తవ పట్టభద్రులకు నమస్సుమాంజలి

రానున్న శాసనమండలి ఎన్నికల్లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి పోటీలో మన సహోదరులైన పి.బూత్‌టక్కర్ నిలువనున్నారు. వారు ఎందరో ప్రజాస్వామ్యవాదులు, మిత్రులు, శ్రేయోభిలాషుల ప్రోత్సాహంతో మన ముందుకొచ్చారు. ఎంతో బాధ్యతాయుతంగా వారిపై, నాపై ఆదరాభిమానాలతో మీరందరూ ఓటరుగా నమోదయ్యారనితలస్తాను. అందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయితే రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఓటరు నమోదుశాతం స్వల్పంగా ఉంది. ఉత్తరాంధ్రకు సంబంధించి కొంతమేర నమోదు జరిగినప్పటికీ ఇంకా నమోదు కావలసిన అవసరం ఎంతైనా ఉంది.

**కావున ప్రియులారా!**

**ఇంత కాలం నమోదు చేసుకోని పట్టభద్రులకు ఎన్నికల కమిషన్ మరో మంచి అవకాశాన్ని కల్పించింది. రెండో విడతగా నవంబర్ 22 నుంచి డిశెంబర్ 7 వరకు పదిహేను రోజుల పాటు నమోదు కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది.**

**ఈ నేపథ్యంలో... 'నేను సైతం' ఒక విన్నపాన్ని మీ ముందుకు తీసుకువస్తున్నాను.**

సహోదరులు పి.బూత్‌టక్కర్ రెండు దశాబ్దాలకు పైగా విశాఖపట్నంలో న్యాయవాద వృత్తిలో వున్నారు. ఆంధ్రాయూనివర్సిటీ 'లా' సొసైటీ అధ్యక్షునిగా పనిచేశారు. గతంలో ఆర్‌టిసి, ఇప్పుడు ఈస్ట్‌కోస్ట్ రైల్వేలకు స్టాండింగ్ కౌన్సిల్‌గా పనిచేస్తున్నారు. 1983లో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బెనారస్ హిందూ యూనివర్సిటీ, వారణాసిలో నిర్వహించిన థర్డ్ ఇండియన్ మూట్‌కోర్ట్ పోటీల్లో ఆంధ్రా యూనివర్సిటీ నుంచి స్టూడెంట్ అడ్వకేట్‌గా పాల్గొన్నారు. 1997లో దక్షిణాఫ్రికా కేప్‌టౌన్‌లో ఒక స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుచేసిన ఇంటర్నేషనల్ యూత్ కాంగ్రెస్‌లో పాల్గొని యువతకు స్వచ్ఛంద సంస్థలు అందించవలసిన చేయూత గురించి ఉపన్యసించారు.

**న్యాయవాదిగా నిరంతరం కష్టించడం... ప్రజల మధ్య సహజీవనం సాగించడం.. వారి సేవలు అవసరమైన చోట బాధ్యతాయుతంగా స్పందించడం...వారి స్వభావం...**

**కావున ప్రియులారా ... ఓటరుగా నమోదు చేసుకుంటారని, వారి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తారని, మీ ఆశీస్సులు అందిస్తారని కోరుకుంటున్నాను.**

**- మీ వేల్పుల సత్యనారాయణ, ఓఫిర్ మినిస్ట్రీస్ ఉత్తరాంధ్ర శాఖ చైర్మన్**



**పి.బూత్‌టక్కర్**

ఎం.ఎ., బి.ఎల్.,

న్యాయవాది

చిరునామా : డోర్ నెం.30-12-13/4, రంగాస్ట్రీట్, దాబాగార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్ : 0891-2526123, 2575324; డోర్ నెం. 5/39, సిరిపురం క్వార్టర్స్, ఆంధ్రాయూనివర్సిటీ, విశాఖపట్నం - 530 003, ఫోన్స్ : 98494-04432, 98661-27770, E-mail : btucker@yahoo.com

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :1 సంచిక : 8 డిశంబర్ 1-15, 2006

## సర్వలోకానికి క్రీస్తును గుర్తుచేసే డిశంబర్

ప్రియులారా! ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులందరూ సంపూర్ణంగా ఆనందించు నెల డిశెంబరుని ప్రత్యేకంగా నేను చెప్పనక్కరలేదు. జగమెరిగిన సత్యమిది. డిశెంబరు వచ్చిందంటేనే సంఘాలు, కుటుంబాలలో ఆనందోత్సాహాలకు కొదువుండదు. ప్రపంచ క్రైస్తవులందరిలో అధికశాతం క్రీస్తు జన్మదినం జ్ఞాపకం చేసుకొను నెల మరి! నెలంతా సంఘాలలో, గృహాలలో కూటములు జరుపుకొంటూ, ఇంటిపై స్టార్‌లు కట్టుకుంటూ రేమము క్రీస్తువారమని అనేకులకు వినమ్రంగా చాటుకునే నెలని క్రైస్తవులు ఆనందిస్తారు. ఈ నెలకు కేవలం నాలుగున్నర నెలల ముందు ప్రారంభించబడి మీ అందరిమన్ననలను అందుకున్నందుకు మాకు, మా జతపనివార్లకు ఎంతో సంతోషం. క్రిస్మస్ లోపే ఇంతటి ఆదరణ మీ అందరిలో మాకు కలిగించిన ప్రభువైన యేసుక్రీస్తుకి స్తోత్రములు. మీ సంఘాల, గృహాల, కూటముల, సభల వివరాలు మాకు తెలిసినంతమట్టుకు ప్రభువు కృపనుబట్టి ప్రకటిస్తున్నాము.

మీరును తెలియజేసి సహకరిస్తే....మేము క్రీస్తునందు మరింత ముందుకు సాగుటకు ఆస్కారమేర్పడుతుంది. మీ సహాయసహకారాలు అందిస్తున్నవారు ఎప్పటివలె అందిస్తూ తగు సూచనలతో మమ్మ బలపరుస్తారని ఆశిస్తున్నాము.ఇకపై మమ్మ ప్రభువునందు మేలుకరంగా నడుపు బాధ్యతగా మీ మీ సంఘాలలో ప్రార్థనలయందు గుర్తుంచుకుంటారని విన్నపం చేస్తూ పెద్దలకు, సంఘ కాపరులకు, విశ్వాసులకు, 'క్రైస్తవనాడు' పాఠకులకు క్రిస్మస్ శుభాకాంక్షలు.

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

వై.కె.

క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.
ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 98491-34647

# దేవుని జ్ఞానం-మానవ విజ్ఞానం

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.**

ప్రియులారా! నేడు సైన్సు ఎంతో పురోభివృద్ధి చెందినను, బైబిలునందు వ్రాయబడియున్న మాటలను విభేదించక పోవుట మనలో కొందరికి తెలిసిన సంగతే. అటువంటి వాటిలో శరీరానికి సంబంధించి ప్రభువైన యేసుక్రీస్తు పలికిన వాటిగా ఉన్న మాటలలో రెండింటిని పరిశీలించుదాము.

*1) నీవు ఒక వెంట్రుకనైనను తెలుపుగా గాని నలుపుగా గాని చేయలేవు.*

*2) మీలో ఎవడు చింతించుట వలన తన యెత్తు మూరెడు ఎక్కువ చేసు కొనగలడు?*

పై రెండు వాక్యములు ప్రభువైన యేసు క్రీస్తు పలికిన వాటిగా మనకు తెలుసు. యేసుక్రీస్తు తన సువార్త జీవితంలో ప్రకటించినట్లు బైబిలునందు చూస్తాము. ఆనాటినుండి విజ్ఞాన యుగమని చెప్పబడిన నేటి వరకును మానవులు అనేక రకముల యంత్రములు, ఔషధములు కనిపెట్టినను యేసుక్రీస్తు పలికిన మాటలకు వ్యతిరేకమైన విధంగా తల వెంట్రుకులను నలుపుగాని, తెలుపుగాని చేయనవి కనిపెట్ట లేకపోయిరి. కొంతకాలం రంగు మార్చగలుగు చున్నారుగాని శాశ్వతంగా రంగులు మార్చేవాటిని కనిపెట్టలేక పోవుచున్నారు.

ఇంకొక వచనంలో ఎవరు తమ ఎత్తును ఎక్కువ చేసుకొనగలడని ప్రశ్నించారు? అప్పటి సంగతేమోగానీ ఇప్పటి రోజులలో అనేకులు మీఎత్తు పెంచుతామంటూ ప్రకటనలిస్తూ మభ్యపెడుచున్నారనిపిస్తుంది. ఎందుకనగా తరచుగా టి.విలలో పేపర్లలో ప్రకటనలు చూస్తుంటాము. ఎత్తు తక్కువగా ఉన్నవారికి ఆ ప్రకటనలెంతో ఆశలు కలిగిస్తాయి. వారి దగ్గరకు వెళ్ళువారు ఎంతవరకూ ఎత్తు పెరుగుతున్నారో ఎవరికిని తెలియదు. ఎత్తు పెరుగుటే నిజమైతే ప్రపంచంలో పొట్టివాళ్ళేఉండరు. అందరూ వారు కోరుకున్నంత ఎత్తు ఎదిగి ఇతరులకు తమను కనపర్చుకుందురు. కాదనలేని నిజమిది. అందువలన అటువంటి ఔషధాలు కానీ యంత్రాలు కానీ ఉన్నాయంటే నమ్ముటకు వీలులేదు. యేసుక్రీస్తు పలికిన మాటలు సజీవంగా నిలుస్తాయి వాటికి మరణంలేదు. ఎందుకంటే నా మాటలు జీవం అనికూడా ఆయనే చెప్పారు. అందువలన మరణంలేని సజీవ మాటలు పలికిన ప్రభువైన యేసుక్రీస్తును తెలుసుకుని అంగీకరించి అనేకులకు ప్రకటించు క్రైస్తవులెంతో ధన్యులని అందరూ అనుకుని బైబిలును చదువుటకు ఆశక్తి రేపువారిగా క్రైస్తవులమైన మనముండుటమేలు.

-ఆమెన్ (అట్లవునుగాక)

## హెబ్రీ వీరుడు

*పాస్టర్ గుంటి అరుణ్‌పాల్ నిర్వాహకులుగా రెవ, రాజశేఖర్, చిత్తూరుజిల్లా, ప్రసంగీకులుగా విశాఖపట్నం ఆరిలోవ ప్రాంతంలో పరిశుద్ధ పండుగలు 2006 డిసెంబరు 10,11,12, తేదీలలో ఘనంగా జరిగాయి. చివరిరోజు తన ప్రసంగంలో హెబ్రీవీరుడుగా యేసుక్రీస్తుని వర్ణిస్తూ చేసిన ప్రసంగం ఆకుట్టుకుంది. క్రీస్తును వివరిస్తూ క్షౌరం చేయించుట అనగా మనబలం తీసివేసి క్రీస్తు తనబలాన్ని మనకిచ్చుట అని దానికి సమ్సోను జీవితమే నిదర్శమని చెప్పారు. వస్త్రాలు తీసివేయట అనగా ఆయన రక్తంలో కడుగబడిన వస్త్రాలు మనకు ధరించి మనలను పవిత్రపరచుటని చెప్పారు. ఇంకనూ వివరిస్తూ గోళ్ళను కత్తిరించుట అనగా గోళ్ళలో మనకు తెలియకుండానే మట్టి చేరుతుందని ఆ విధంగానే మనహృదయాలలో కూడా పాపం మనకు తెలియకుండానే చేరుటకు అవకాశముందని దాన్ని కూడా ఆయనే శుద్ధిచేసి మనలను పవిత్రపరచుకొనునని చెప్పారు. అలా పవిత్ర పరచబడిన వారిని వధువుగా, వధువు సంఘంగా అంగీకరిస్తారని వివరించారు. "పరిశుద్ధపండుగలు" తమ సంఘం "ఆర్మీ ఆఫ్ ది లార్డ్ మినిస్ట్రీస్-హోలీచర్చ్" 13వ, వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసినట్లు పాస్టర్ గుంటి అరుణ్‌పాల్ చెప్పారు.*

## మీకు తెలుసా ?



BIRTH OF CHRIST,
JESUS CHRIST BETWEEN 4BC-AD29?
MARY M/O JESUS CHRIST

QUEEN ELIZABETH-2
B-1926
COIN ISLE OF MAN 1997

**యేసుక్రీస్తు, తన తల్లి మరియమ్మ ఒడిలో వరవశిస్తున్న చిత్రంతో ఐరోపా ఖండంలోని 'ఐల్ ఆఫ్ మేన్' దేశం 1997లో ఈ నాణేన్ని ముద్రించింది. ఒక క్రౌన్ విలువ గల ఈ నాణెం భారతీయ ద్రవ్యంలో సుమారు 20రూపాయలు.**

**కేవలం కొంతమంది నాణేల సేకరణదారుల వద్ద మాత్రమే ఈ అరుదైన నాణం ఉంది. ఈ నాణాన్ని విశాఖవాసి, లిమ్కా బుక్ రికార్డీ డి.సత్యబుద్ధ సేకరించారు.**



**కీ॥శే॥ తోట ప్రభాకర్**
**సీనియర్ జర్నలిస్ట్**
**మరణం : 5-12-2006**

### "గుర్తుంచుకుంటాం"

**క్రైస్తవనాడు పసితనపు అడుగులు...**
**మీ ఈ లోక జీవిత యాత్ర చివరి అడుగులు...**
**రెండు నెలల మీ సహకారం, సలహాలు**
**క్రైస్తవనాడు గుర్తుంచుకుంటుంది.**
**మీ చివరి దినాలలో మీ అనుభవ జ్ఞాన అమూల్య సలహాలు మాకందింపజేయుటకు మిమ్మును మాకు పరిచయం చేసిన యేసుక్రీస్తును క్రైస్తవనాడు సదా స్మరించుకుంటుంది.**

# దేవుని యొద్ద - సమృద్ధి

*దేవుని యొద్దకు రండి! అప్పుడాయన మీ యొద్దకు వచ్చును.* యాకోబు 4:8

**దేవుని యొద్ద ఏమున్నవి?**

**1. ఆయన యొద్ద పాపక్షమాపణ ఉంది.** (కీర్తనలు 130:4)

లోకములో కల్మషముతో జీవిస్తున్న మనుషులు దేవుని యొద్దకు వచ్చినట్లయితే పాపక్షమాపణ కలుగుతుంది. పాపులను క్షమించుటకు మనుష్య కుమారునికి అధికారము కలదు అని యేసుక్రీస్తు తెలియజేశారు. ఇట్టి అధికారము యేసుప్రభువుకు తప్ప మరెవరికీ లేదు. మనిషి పాపము కలిగియున్నాడనే ఆధ్యాత్మిక సత్యం బైబిలు గ్రంథములో సుస్పష్టమే!

పాప క్షమాపణ కొరకు దేవుడు ఏమి చేశాడు? మనుషులు ఏమి చేయాలి? రక్తము చిందింపకుండా పాపక్షమాపణ కలుగదని ధర్మశాస్త్ర గ్రంథములో తెలుపబడిన సత్యం. కాబట్టి మానజాతి క్షమించబడునట్లు పరిశుద్ధుడైన దేవుని రక్తము అవసరమైయుండెను. హెబ్రీ 9:21-22 ప్రకారం ఆ దేవాదిదేవుడే యేసుక్రీస్తు అనుపేరున లోకమునకు వచ్చి సర్వపాపముల పరిహారం నిమిత్తం శిలువలో బలియాగమయ్యాడు. ఇందుకు సంక్షిప్త రూపము యోహాను సువార్త 3:16 వచనం మరియు 1 యోహాను 3:16 వచనం.

మనుషులు చేయవలసిందేమిటనగా యేసుప్రభువని (దేవుడని) నోటితో ఒప్పుకొని, హృదయంలో విశ్వసించి మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము బాప్తీస్మం పొందాలి. రోమా 10:9-10 మరియు అపొ.కార్య 2:38.

**2. ఆయన యొద్ద కృప దొరుకును** (కీర్తనలు 130:7)

దేవుని కృపకు ఎన్నో నిర్వచనాలు ఇచ్చారు భక్తులు. అయితే ప్రధానంగా చెప్పుకోదగ్గ నిర్వచనం ఏమిటంటే "మనుష్యుడు దేవుని నుండి దేన్నైతే పొందుటకు అర్హుడు కాదో దేవుని నుండి దాన్ని పొందుటయే కృప. ఈ కృప బైబిలు గ్రంథములో ప్రారంభమైంది ఆదిలోనే, అనగా సృష్టిలో మొదటి మానవులైన ఆదాము, హవ్వలు పాపములో పడిపోయినప్పుడు (దేవుని ఆజ్ఞను అతిక్రమించినప్పుడు) వారు దిగంబరులైనప్పుడు చర్మపు చొక్కాయిలను తొడిగించియున్నాడు. అలాగు చర్మపు చొక్కాలను తొడిగి కప్పుటలో దేవుని కృప ప్రారంభమైనది.

గనుక నాటి ఆదాము హవ్వల నుండి నేటి 'మన' వరకు మానవజాతి దేవుని కృపను నిత్యము అనుభవిస్తుండటం గొప్ప విషయం. అందుకే 136వ కీర్తనలో 26 సార్లు ఆయన కృప నిరంతరముండును అని కీర్తనకారుడు తెలియజేశాడు. కొత్త నిబంధనలో పౌలు భక్తుడు రోమీయులకు వ్రాస్తూ... పాపము ఎక్కడ విస్తరించెనో అక్కడ కృప అపరిమితముగా విస్తరించెను అని తెలియజేస్తున్నారు. కృప అంత అపరిమితంగా ఉంది గనుకనే కేవలం యేసుక్రీస్తును విశ్వసించుట ద్వారా కృపచేత రక్షింపబడియున్నాము అని తెలియజేశారు. రోమా 5:21 మరియు ఎఫెసీ 2:8

**3. ఆయన యొద్ద సంపూర్ణ విమోచన దొరుకును.** కీర్తన. 130:7.

సంపూర్ణ విమోచన ఎందుకు అవసరం? మనమేమైయున్నాము?

మనుషులమైనను మనము కర్మ పాపులమైయున్నాము. పాపమునకు దాసులమైయున్నాము. కాబట్టి పాపదాస్యములో నుండి దేవుడు విమోచించి నీతికి దాసులగునట్లు చేసాడు. రోమా 6:17, 18. విమోచన అనేపదం పాత నిబంధనలో ఎక్కువగా వాడబడిన పదం. అయితే కొత్త నిబంధనలో ఆ పదం క్షమాపణ అని వాడబడింది. అంటే పాపక్షమాపణ, విమోచన అనేవి సరిసమానమైన పదాలు. కాబట్టి ఎఫెసీ 1:7లో విమోచన అనగా అపరాధములకు క్షమాపణ లభించింది అని భక్తుడు తెలియజేశాడు. అయితే క్షమాపణ, కొత్త నిబంధన ప్రకారం యేసుక్రీస్తు రక్తముద్వారానే మనకు కలిగినదని అందుకే ఆయన యొద్దకు రమ్మని మనుషులను దేవుడు పిలుస్తున్నాడు. యేసు సంపూర్ణంగా (మనుష్యులకు) విమోచన కలుగజేయువాడు.

**4. ఆయన యొద్ద త్రోసివేయని ప్రేమ ఉంది.** యోహాను 6:37

లోకములో మనుషులు ఒక్కోసారి తమస్వార్థం కోసం మనలను ప్రేమిస్తారు. కొన్నిసార్లు మనలను బయటికి గెంటివేస్తారు కూడా, మనుషుల మధ్య ప్రేమ కేవలం వారి వారి స్వార్థాన్నిబట్టి ఉండేదే. అది తాత్కాలికమైనది. అయితే యిర్మియా భక్తుని ద్వారా దేవుడంటున్నాడు. శాశ్వతమేన ప్రేమతో నిన్ను ప్రేమించుచున్నాను. విడువక నీ యెడల కృప చూపుచున్నాను. ఆ ప్రేమయే శిలువలో మనుషుల పాపముల కొరకు ప్రాణము పెట్టునట్లు చేసింది. లోకములో మనము చాలా చార్లు డబ్బుకొరకు, వస్తువుల కొరకు, పదవుల కొరకు ఒకర్ని ఒకరం ప్రేమించుకుంటూ ఉంటాము. మరి కొందరు శారీరక కోరికల కోసం ప్రేమించుకుంటూ ఉంటారు. ఇంతేకదా ఈ లోకప్రేమ. అయితే ఏ స్వార్థంలేని యేసుప్రభువు నీవు నేనుపాపములో నశించి పోతున్న మనుష్యులందరు తనద్వారా రక్షించబడి మోక్ష రాజ్యంలో అనగా పరలోకంలో నిత్యము తనతో ఉండాలని ఈ భూలోకంలో సిలువలో మరణించాడు. ప్రాణం పెట్టుటకు వచ్చియున్నాడు కాబట్టే నాయొద్దకు వచ్చువానిని నేనెంత మాత్రమును బయటకి త్రోసివేయను అని ఆయన తెలియ జేశాడు. యదార్థవంతులుగా మనలను పుట్టించిన దేవుడు ఆ యదార్థతను కోల్పోయి పాపములో పడిపోయినపుడు మనకోసం భువిలో కలువరిలో తన సిలువ రక్తముతో కొన్నాడు. అందుకే ఆయన యొద్ద త్రోసివేయని ప్రేమ ఉంది. ఆ ప్రేమలో నీవున్నావా? ఆ ప్రేమ నీకు కావాలా?యేసు యొద్దకు రమ్ము.



**5. ఆయన యొద్ద స్వస్థత యున్నది** అపొ॥కార్య 3 :6,8

పుట్టినది మొదలుకొని కుంటివాడైన యొక భిక్షకుడు శృంగారమను దేవాలయపు ద్వారము నొద్ద వుండగా పేతురు యోహానులు దేవాలయములో ప్రవేశించబోయినప్పుడు వాడు చూసి భిక్షమడుగగా! పేతురును యోహానును వానిని తేరిచూచి మాతట్టు చూడుమనిరి. వాడు వారియొద్ద ఏమైన దొరుకునని కనిపెట్టుచు వారియందు లక్ష్యముంచెను. అంతట పేతురు- వెండి బంగారములు నాయొద్ద లేవుగాని నాకు కలిగినదే నీకిచ్చుచున్నాను. నజరేయుడైన యేసుక్రీస్తు నామమున నడువుమని చెప్పి వాని కుడిచెయ్యి పట్టుకొని లేవనెత్తెను. వెంటనే వాని పాదములును, చీలమండలును బలము పొందెను. వాడు దిగ్గున లేచి నిలిచి నడిచెను. నడుచుచూ గంతులు వేయుచు దేవుని స్తుతించుచూ వారితో కూడా వెళ్లెను. ఇట్టి స్వస్థతకార్యములను నాలుగు సువార్తలైన మత్తయి, మార్కు, లూకా, యెహానుల సందేశాల్లో ఎక్కువగా చూడగలము. దేవునియొద్ద అసంపూర్ణత లేదు. ఆ భిక్షకుడు పూర్ణస్వస్థత పొందినట్లు మనము చూడగలము. అపొ॥కార్య 3 :16. ఒక వ్యక్తి స్వస్థత పొందవలెనంటే యేసునందు విశ్వాసముంచవలెను. ఎందుకంటే ***అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది.***

యెషయా 53:5

**6. ఆయన యొద్ద విశ్రాంతి కలుగును.** మత్తయి 11:28, ప్రకటన 14:13

**ఎందుకు విశ్రాంతి అవసరం?**

మనుష్యులు నిత్యము ప్రయాసపడుచున్నారు. ప్రయాసపడుటకు కారణం వారికున్న భారం. ఏ భారం? ప్రతి మనుష్యుడు అరికాలు మొదలుకొని నడినెత్తివరకు కొంచెమైనను స్వస్థతలేక భారముతో ఉన్నాడు. దైనందిన జీవితంలో ఏదో ఒకరోగం వ్యసనం కలిగి హృదయంలో భారముకలిగి అశాంతితో జీవిస్తున్నాడు. ఇలా ఎంతోమంది నేటికి భార భరితంగా జీవితాన్ని అతి కష్టం మీద గడుపుచున్నారు.కాబట్టి యేసుప్రభువు మన భారాన్ని ఆయన మీద వేయమంటూ పిలుస్తున్నాడు. అప్పుడు ఆయన మనకు విశ్రాంతి కలుగజేస్తాడు. అయితే ఇందులో రెండు ప్రాముఖ్యమైన మాటలు గమనించాలి. ప్రభువును నమ్ముకున్న వ్యక్తులు శారీరకంగా మరణించిన వారు ధన్యులు అని దేవుడు చెప్పుచున్నాడు. ఎందుకంటే లోకంలో అది మరణం అని చెప్పగలం. కాని దేవుడు ఆ మరణాన్ని నిద్ర అంటున్నాడు. లోకం దృష్టిలో అది మరణం దైవదృష్టిలో అది నిద్ర. ఈ నిద్ర ద్వారా మనము శాశ్వతంగా ప్రభువుతో విశ్రాంతిలోకి ప్రవేశించబోవుచున్నాము. యేసురక్తములో కడుగబడి విశ్వాసముతో రక్షించబడిన మనుషులకు ఆయన యొక్క విశ్రాంతిలో ప్రవేశించుదమను వాగ్ధానము ఇంక నిలిచియుందని హెబ్రీ 4:1లో మనం ధ్యానించగలం. నిత్యము ఆయన యొద్ద మనకున్న విశ్రాంతి ఎంత గొప్పది. ఇదెంత భాగ్యమోకదా!

**7.దేవుని యొద్ద బహుమాన మున్నది.** యెషయా 49:4.

నా బహుమానము నా దేవుని యొద్దనే యున్నది అని అంటున్నాడు. ఏమిటా ప్రధానమైన బహుమానం? 6 వచనంలో తెలుపబడినట్లు ఇశ్రాయేలు ద్వారా భూదిగంతముల నివాసులు పొందవలసిన బహుమానం రక్షణ. యెషయ 45:22. మరియు అపొ॥కార్య 4:12. మరి ఏ నామమున, ఎవరి వలన రక్షణ కలుగదు. యేసుక్రీస్తు నామముననే (రక్షణ) అనే బహుమానం పొందగలం. ఇందులో మరొక ప్రాముఖ్యమైన సందేశము దాగి యున్నదని బైబిలు గ్రంథం మనకు బోధిస్తుంది. దేవుని బిడ్డలమైన మనము ఆయన బహుమానమును 3 రకములుగా ధ్యానించగలము. ఎ) గర్భఫలము, బి) భూ ఫలము, సి) ఆత్మఫలము (మారు మనస్సుకు తగినఫలము)

**ఎ)గర్భఫలము :** ఇది దేవుడిచ్చు బహుమానమే గాని కేవలం మనష్యుల వలన కలిగేది కాదు. కీర్తన 127:3.

**బి) భూఫలము :** ఇది దేవుని మాట శ్రద్ధగా వింటే గొప్ప ఫలముగా వుంటుంది. ఇస్సాకు నూరంతలు ఫలము పొందాడు అలా వుంటుంది. గొప్ప ఫలము ద్వితీ, 28:4, ఆది,26:12.

**సి) ఆత్మఫలము :** మారుమనస్సుకు తగిన ఫలములు ఫలించునని లూకా 3:8. ఆత్మఫలము అని గలతీ 5:22లో దేవుడు తెలియజేశాడు. ఎప్పుడు ఇలా ఫలించి దేవుని బహుమానం పొందగలమంటే ద్వితీ 28.1,4 ప్రకారం ఆయన యందు నిలిచి యుండాలి. అప్పుడే బహుగా ఫలిస్తాము బహుమానం పొందగలుగుతాము. ఇకపోతే ప్రధానంగా 7 కిరీటాలు దేవుడిచ్చే బహుమానములేనన్న వాక్య సత్యాన్ని మనం మరువరాదు. 1. 2 తిమోతి, 4:8, 2.యాకోబు 1:12.

ఈ లోకములో మనుష్యులు ఒక్క అడుగు ముందుకేసి దేవుని యొద్దకు వస్తే అప్పుడాయన అదే మనుష్యుల యొద్దకు వచ్చి తన సమృద్ధిచేత దీవిస్తాడని పై మాటలైన పాపక్షమాపణ, కృప, సంపూర్ణ విమోచన, ప్రేమ, స్వస్థత, విశ్రాంతి, బహుమానములు ఖచ్చితంగా తెలియుజేయుచున్నవి.

దేవుని యొద్దకు వచ్చువారిని ఆయన తన సమృద్ధితో నింపునుగాక.

– రెవ. మాదం భాస్కర్, కడపజిల్లా

## టి.వి. లో క్రైస్తవ ప్రసంగాలు

**ఆదివారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో పి. సతీష్ కుమార్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**సోమవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఆర్. సింగ్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో పి. జోషి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**మంగళవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జోయల్ జశ్వంత్ గుమ్మడి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో యు.సోలోమోను ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జాషువా డాన్యియల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
తేజ టి.విలో టి.డి. ప్రసన్న కుమార్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**బుధవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాన్ లాజసర్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో సుదర్శన్ పి.జ్యోతి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జోసెఫ్ కిషోర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**గురువారం :**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. ఎస్తేర్ రాణి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో పి.జె. స్టేఫిన్‌పాల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో క్రీస్తుజ్యోతి ఆశ్రమం (ఆర్.సి.ఎం) ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**శుక్రవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

**శనివారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. మోషేష్ చౌదరి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో దైవవాక్కి (ముత్తంగి) ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో యజ్ఞమూర్తి వేణుగోపాల్ ఉదయం 6-30 నుంచి 7గంటల వరకు
తేజ టి.విలో జి. శామ్యూల్ ఉదయం 6 నుంచి 6-30 వరకు
తేజ టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
ఈ-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 8-30 నుంచి 9 గంటల వరకు



# చాకిరేవు



- ఎడిటర్

# బోధలో జాగ్రత్త ఉండాలి

*హేతువడుగు ప్రతివానికి సాత్వికము తోనూ, భయముతోనూ, సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగాఉండి, మీహృదయములయందు క్రీస్తును ప్రభువుగా ప్రతిష్టించుడి.* (1 పేతురు 3:16)

ప్రియులారా! నేటి దినాలలో విశ్వాసులు బైబిలు చదువుట యందు, గ్రహించుటయందు ఎంతో ఆసక్తి కనపరుస్తున్నారు. బైబిలు అనేకులు నేర్చుకుంటున్నారు. మరనేకులు అడిగి సందేహాలను తీర్చు కుంటున్నారు. అందును బట్టి బోధకులు బైబిలు క్షుణ్ణంగా ఎరుగుటకు ప్రయత్నించాలి. విశ్వాసులు ఎప్పుడు ఏ సందేహమడుగుతారో మీరూహించలేరు. తగు సమాధానం మీ వద్ద ఉండాలి. అలా మీరు లేనపుడు విమర్శలకు తావిచ్చువారుగా సంఘానికి కనబడుదురు. మీకే తెలియనప్పుడు మీరేమి బోధిస్తారని వారడగవచ్చును జాగ్రత్తసుమా! అలా అడిగిన వారికి కొందరు ప్రార్ధన చెయ్యండి అని చెప్పెడి మాట చాలా పాతది. కనీసం మీరు ఆరోజు అప్పటికప్పుడే చెప్పకపోతే, మీకంటే జ్ఞానులనడిగి చెప్పుతామని వారిని సముదాయించి, మిమ్మును మీరు తగ్గించుకొనుటమేలు, లేనిపోని బేషజాలకు పోతే సంఘాలలో గలిబిలి జరుగుటకు కారకులు మీరే అగుటకు ఆస్కారమేర్పడుతుంది. అలా చెప్పి వారడిగిన వాటికి సమాధానములు తెలుసుకొని వారి సందేహాలను తీర్చుట క్రైస్తవ లక్షణం, ప్రభువునందు మీరు ఎదుగవచ్చును విశ్వాసులను ఎదిగించుటలో కారకులు కావచ్చును. నేటి దినాలలో కొందరైతే కావాలనే ''వారివారి'' సిద్ధాంతాలను అందరిపై రుద్దుటకు బయలు దేరినట్లు తెలుస్తుంది. వారికి తగు జవాబిచ్చు వారిగా మీరుండటకైననూ బైబిలు మీరెక్కువ తెలుసుకోవాలి. అంతేగానీ సంఘం కట్టుకున్నాం, బ్రతికేస్తున్నాం అనుభావన మీలోనికి రానీయకండి కేవలం ఈ లోకంలో బ్రతకడానికి బైబిలు కాదని, ఈలోకం మందు ప్రభువునెరిగి, అనేకులకు తెలియజేయుటకు బైబిలని గుర్తుంచు కొను వారే జ్ఞానులు. బోధింపబడిన వారందరూ దేవుని దృష్టిలో బ్రతికింప బడునట్లు చేయుటకే బైబిలని గుర్తుంచు కొను వారిగా బోధకులు ఉండాలని విజ్ఞుల అభిప్రాయం, బోధించువారు అంతటి జాగరూకత కలిగి ఉండాలనే అనేకుల అభిప్రాయాన్ని గుర్తించి ఆ విషయం మీకు తెలియజేయాలనే సంత్సంకల్పమే ఈవ్యాస ముఖ్యోద్ధేశము.


విశాఖపట్నం రాజీవ్‌నగర్

**పాస్టర్ ఆనంద్ జాషువా,**
**పాస్టర్ శిరీషా జాషువా వారి**
ఆధ్వర్యంలో ఇమ్మానుయేలు నూలైఫ్ ఫెలోషిప్ చర్చి రాజీవ్‌నగర్‌లో క్రిస్మస్ శుభసందర్భంగా క్రిస్మస్ పండుగ బాగా జరిగింది. క్రీస్తు యొక్కప్రేమను చాటుతూ పేదలకు చీరలు, దుప్పట్లు, పేద పిల్లలు 50 మందికి చార్లెస్ లంచ్ ఏర్పాటుచేసిరి. మేరీ క్రిస్టియానా, మేరీ అనిత్ మరియు సంఘసభ్యులు పాల్గొంటిరి.

**పాస్టర్ ఆనంద్ జాషువా**
ఇమ్మానుయేల్ న్యూ లైఫ్ ఫెలోషిప్
రాజీవ్‌నగర్,
విశాఖపట్నం - 46
సెల్ : 9393118454



క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు

భూమ్యాకాశములను సృజించిన యెహోవా నామము వలనే మనకు సహాయము కలుగుచున్నది (కీర్తన 124:8)

**యేసు సహవాసము**

బ్రదర్ కె.ఆర్.స్వామి (ఎఫెఫ్రా)
రాజీవ్‌నగర్, వడ్లపూడి (ఎస్ఓ),
విశాఖపట్నం - 46
సెల్ : 9849633650




ప్రభువు యొక్క మహాకృపలో ఆయన మమ్మును దర్శించే విధంగా దేవరాపల్లి మరియు పరిసర ప్రాంత నివాసులు, సంఘ విశ్వాసులు మరియు యావన్మంది ప్రజల ప్రార్ధన అవసరతల కొరకు...

**గెత్సమనే ప్రార్ధనా శిఖరం**

మీ దుఃఖములో, వేదనలో కృంగియున్న స్థితిలో ఫోన్ చేయండి
మీ కొరకు ప్రార్థనాయోధులు దేవునితో పోరాడి ప్రార్థిస్తారు.
మీ దుఃఖం ఆనందంగా మారును
ప్రార్థనాశిఖరం 24 గంIIలు రేయింబవళ్లు పనిచేయునని మరవకండి!

మీ ప్రార్థనావసరతల కొరకు సంప్రదించవలసిన
సెల్ నెం. 9985536998
గెత్సమనే ప్రార్థనాశిఖరం, వైఎన్ కాంప్లెక్స్ మేడపైన,
యు.సి.ఓ. బ్యాంక్ ప్రక్కన, దేవరాపల్లి, 531030



ప్రేమతో ఆహ్వానించువారు : **బంగారి సాల్మన్ రాజు**
ప్రేయర్‌సెల్ కమిటీ, జెజిఆర్‌పిఎఫ్ఎ, దేవరాపల్లి


## మేము దేవుని జతపనివారమై యున్నాము (1 కొరింథీ 3:9) 'క్రైస్తవనాడు' ను సంప్రదించుటకు జతపనివారు

**వై.కె.రాజు,** 9849134647, 0891-6575527(రె)
**పాస్టర్ జె.స్టీవెన్,** 9848709352, ఆరిలోవ, విశాఖ
**పాస్టర్ వి. ప్రసాద్‌పాల్,** అగనంపూడి, విశాఖ, 9396863828
**పాస్టర్ ఎం.భాస్కర్,** కడప, 9866368503
**పి.డేవిడ్‌రాజీవ్** టెక్కలి, 9347262030
**పాస్టర్ సి.హెచ్.సూర్యనారాయణ** చీపురుపల్లి, 08952283243
**పాస్టర్ జి.ఎలీషా** నర్సీపట్నం, సెల్ : 9391185124


**పాస్టర్ జాలాపాల్,** విజయవాడ, 9347728846
**జె.సుందరబాబు,** 0891-6943095 పాతగాజువాక
**పాస్టర్ ఎం.మోహన్‌పాల్,** 9949704202, పార్వతీపురం
**పాస్టర్ ఎన్.బి.అనుగ్రహం,** ఆర్.కె.పురం, విశాఖ, 9247279195
**కె. మరియరాజు,మేరీ కుమారి,** విజయవాడ, 98483-17653, 9866282900
**పాస్టర్ జెషురూన్,** రాజాం, పాలకొండ 9391671905
**పాస్టర్ బి.ఎలీషా,** 0891-2601021, మధురవాడ

**పాస్టర్ కె.సామ్యూల్‌రాజు,** 9393261632, తూ.గో.జిల్లా
**డి. ఐజక్,** ఆరిలోవ కాలనీ, విశాఖ
**పాస్టర్ వరప్రసాద్,** 9849939375, విజయనగరం
**పాస్టర్ డానియేలు,** అరకు; **పాస్టర్ సామ్యేలు,** ఈతమానువలస
**పాస్టర్ పి. గమలీయేలు,** 9989369530 చంద్రయ్యపేట, శ్రీకాకుళం
**ఆర్.చందరరావు, ఈశ్వరమ్మ** పొందూరు, శ్రీకాకుళం
**పాస్టర్ కె.నిత్యానందం,** పాలఖండ్యాం, శ్రీకాకుళం

**గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

# నిత్యజీవమిచ్చు బైబిలు నేర్చుకుందాం! నేర్పుదాం! ప్రభువు యిచ్చు మేలు పొందుదాం!!

# బైబిల్ ప్రాముఖ్యత




**జ్ఞానుల నాలుక మనోహర మైన జ్ఞానాంశములు పలుకును.** సామెతలు 15:2

బైబిలు దేవుని గ్రంథమని, అందు గల లేఖనాల పరమార్ధం మానవులందరును ఎరిగి తనను తెలిసికొందురని దేవుని ఉద్దేశ్యమై ఉన్నది. దేవుని ఉద్దేశాలను సం పూర్ణంగా ఎరుగుటకు దానిని దివారాత్రులు ధ్యానింప బద్ధులై యున్నాము. దేవుని ఉద్దేశాలను ఎరుగుట ఎలా? అలా బైబిలును పరిశోధిస్తే....

**కొంత ఇచ్చట కొంత అచ్చట యెహోవా వాక్యము మీకు వచ్చు ను. యెష 28:13**

దేవుడు తను చెప్ప దలచుకొన్నది ఒకేచోట చెప్పరని, కొంత ఒకచోట, మరికొంత ఇంకొక చోట ఉంటుందని, వాటిని వెతికి చదివి గ్రహించి ఒక వరుసక్రమములో చదువున ప్పుడే ఆయన ఉద్దేశ్యములు మనకు అవగాహనమగును. మన ఉద్దేశాలను అందులో జొప్పించరాదు. అది మనకు శ్రమ.

**ఆలోచన చెప్పువారు లేనిచోట ఉద్దేశ్యములు వ్యర్థమ గును. ఆలోచన చెప్పువారు బహుమంది యున్న యెడల ఉద్దే శములు దృఢపడును. సామి 15:22.**

పై లేఖన భాగం మనం గ్రహిస్తే ఆలోచన చెప్పువారు లేకపోతే ఉద్దేశాలు అవి మానవులవైనా, దేవునివైనను వ్యర్ధమగునని తెలుస్తుంది. **మనం దేవుని గూర్చి ఆలోచించున ప్పుడు, దైవాలోచన కలిగి సత్యవాక్య మును సరిగా విభజించువానిగా ఉండవలెను.** లేనియెడల దేవుని వాక్యము కలిపి చెరుపబడి కుటుంబములకు కుటుంబములే నరక పాత్రులగుటకు అవకాశ మెక్కువ. బైబిలు నానా సమయాల లోను సుమారు 40 మంది వ్రాసినట్లు ఎవరు ఏ కాలమందును వ్రాసినను అవన్నియు ను ఒకే వ్యక్తి (దేవుని శక్తి) ఉద్దేశ్యమై నట్లును, ఒక్క అర్ధమే వచ్చునట్లును, దేవునిని సంపూర్ణముగా ఎరుగుటకు తోడ్పాటు కలిగించునట్లును కనబడును. బైబిలునందు గల 66 పుస్తకముల పరమార్ధం పరమాత్ముని తెలుపు సుళువైన మార్గము.

**దేవోక్తులు యూదుల పరము చేయబడెను. రోమా 3:2.**

దేవుని మాటలు యూదుల పలుకు దురని, వారిని దేవుడే ప్రత్యేక జనాంగ ముగా ఏర్పరచు కొన్నారని బైబిలు చదువువారికి తెలియని విషయం కాదు. అందు కారణంగా బైబిలు చదివి గ్రహిం చుటకు యూదుల రచనాశైలిని మనం గ్రహింపబద్ధులై యున్నాము. ఇశ్రాయేలీ యులు వ్రాయునప్పుడు జరిగిన విష యం ముందుగా వ్రాసి, దాని వివరణ తరువాత వ్రాయుదు రను సంగతి బైబిలు నందు మనకనేక చోట్ల కనిపించును.

బైబిలును వివరించాలనే నా సంకల్పాన్ని అభినందిస్తున్న వారందరిని బట్టి దేవునికి స్తోత్రములు.

3

## ఆదికాండము

***దేవుడు – జలముల మధ్యనొక విశాలము కలిగి ఆజలములను ఈ జలములను వేరుపరచుగాకని ఆజ్ఞ యిచ్చెను. దేవుడు ఆ విశాలము చేసి విశాలము క్రింది జలములను విశాలము మీది జలములను వేరు పరపగా ఆ ప్రకారమాయెను. దేవుడు ఆ విశాలమునకు ఆకాశ మని పేరు పెట్టెను. అస్తమయ మును ఉదయమును కలుగగా రెండవ దినమాయెను.*** (ఆది1:6,7,8,)

ప్రియులారా ప్రపంచ జనాభాలో అనేక జాతులు, విభిన్న సంస్కృతులున్నవని మనకు తెలును. అలాంటి వాటిలో మన సంస్కృతి ఒకలా రోజుని లెక్క కడుతుంది. బ్రిటిష్ సంస్కృతి రోజుని ఒకలా లెక్కకడుతుంది. మన కేలండరు ప్రకారం సూర్యోదయం నుండి సూర్యోదయం వరకు ఒక రోజుగా పరిగణిస్తుండుట మన తెలుగు కేలండరులో చూస్తాం. బ్రిటిష్ కాలమానం, ఇప్పుడు ప్రపంచ మంతా అనుసరిస్తున్న కాలమానం ప్రకారం అర్ధరాత్రి 12గం॥నుండి రోజు ప్రారంభమై మరునటి అర్ధరాత్రి 11గం॥59 ని॥లకు రోజు ముగుస్తుంది. బైబిలు వ్రాయబడినది ఇశ్రాయేలు జనాంగములో గల గోత్రముల వారిచే. వారి కాల మానం ఆనాటి రచనా శైలిని బట్టి మనం చెప్పవచ్చు. వారికి ఒక దినం సాయంత్రం నుండి మొదలై మరుసటి సాయంత్రవరకు పైన చదివిన లేఖన భాగాలను బట్టి అర్ధం చేసుకొనవచ్చును. బైబిలు నందు తగు వివరణ మరొక చోటను ఉంటుంది. కొంత లేఖనం మన కిక్కడ కనబడ్తుంది. మరి కొంత ఇంకొక చోట ఉంటుంది. తగు సమయమందు దానిని మీ ముందుకు తెస్తాను. దాని అవసరం వచ్చినపుడు వివరించబడుతుంది. ఇక వాక్యవివరణలోకి వెళ్దాము...

జలముల మధ్య విశాలము కలుగమన్నాడు. అనగా అంతయు ఏకమైయున్న జలము రెండుగా మధ్యకు వీడుట వలన రెండు జలభాగముల మధ్య విశాలము (శూన్యము) అనగా ఆకాశమని పై వాక్యములో చదువుకున్నాము. ఆవిధంగా ఆకాశము ఏర్పడింది. అదేవచనంలో దేవుడు ఆ విశాలమును "చేసి" అని వ్రాయించాడు గమనించాలి. ఆకాశాన్ని చేసాడంటే ఎందుకు చేసాడు? అందేమేమి ఉన్నాయనే విషయాన్ని మునుపటి సంచికలో చదివారు. అలా చేయబడిన ఆకాశము పైన జలములున్నాయని దేవుని గ్రంథమైన బైబిలునందు దేవుడు వ్రాయించి నేటికి సుమారు 4వేల సంవత్సరాలు అయినట్లు బైబిలు పండితుల,విజ్ఞుల అంచనా. నేటి సైన్సు కూడా ఆకాశము పైని అపారమైన జలరాశులున్నవని వెల్లడించుటవలన దేవుని మాటగా బైబిలున్నందున్న వచనం ప్రపంచంలో అనేకులను ఆలోచనలో పడవేసి నమ్ముటకు ఆధారమేర్పడునట్లు చేసిన దేవునికి మనందరమును స్తోత్రములు చెల్లిద్దాము. ఆకాశము అని ఇక్కడ వ్రాయించిన దేవుడు తనచిత్త ప్రకారము ఆకాశములు అని బహువచనం ఇంకొకచోట వ్రాయించాడు. కొంత ఇచ్చట కొంత అచ్చట అను దానిబట్టి ఆకాశమహాకాశాలు ఉన్నవని మనం నమ్ముతున్నాం. దేవుని చిత్తప్రకారం ఆకాశము క్రింద మనకోసం ఏమి సిద్ధపరచాడో తదుపరి వచనాలలో చూసుకుంటూ ముందుకు సాగుదాం.... అస్తమయమును ఉదయమును కలుగగా రెండవ దిన మాయెను. రెండు దినములలోను చేసినది తెలుసుకున్నారని నమ్ముతున్నాం.

(మిగతా తరువాయి సంచికలో....)

'క్రైస్తవనాడు' పత్రిక కొరకు సంప్రదించండి:
ప్రతిరోజూ ఉదయం 8 గం॥ నుండి రాత్రి 8 గం॥లోపు
సెల్: 9866113513

క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు

యునైటెడ్ క్రిస్టియన్ ప్రేయర్ హాల్

సిద్ధార్థనగర్, వడ్లపూడి, విశాఖపట్నం - 530 046

"ఆకాశమందు నివాసియైన దేవుడు తానే యత్నమును సఫలము చేయును గనుక ఆయన దాసులమైన మేము కట్టుటకు పూనుకొనుచున్నాము" (నెహెమ్యా 2:20)

ప్రెసిడెంట్ :
మిస్టర్ ఎం.జాన్ మిల్టన్
ఫోన్ : 0891-2757826

సెక్రటరీ :
మిస్టర్ జె.ఆనంద్‌కుమార్
సెల్ : 9849855385

ట్రెజరర్ :
మిస్టర్ టి.గ్లాడ్‌స్టోన్
సెల్ : 9440427721

'ప్రేయర్ హాల్' నిర్మాణం సంపూర్తి అగునట్లు మీ ప్రార్థనాసహకారం అందించండి

సెంటినరీ బాప్టిస్ట్ చర్చి అనకాపల్లి వారి
క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు

క్రిస్మస్ వేడుకలు 18-12-2006 నుండి 1-1-2007 వరకు అతి వైభవంగా జరపబడును. కావున భక్తులెల్లరూ పాల్గొని దేవుని మహిమపరచవలసిందిగా కోరుచున్నాము.



ఎ.నటేశన్,
ప్రెసిడెంట్,
ఫోన్ : 225167

ఎస్.ఐ. సురేష్‌కుమార్
సెక్రటరీ
సెల్ : 9849393405

పి.భూషణ్‌బాబు,
ట్రెజరర్
సెల్ : 9849120856

ఎన్.జార్జివిల్సన్, వైస్ ప్రెసిడెంట్
జి.శేషుకుమార్, జాయింట్ సెక్రటరీ
ఎ.జె.మోహన్‌దాస్, జాయింట్ ట్రెజరర్

కౌన్సిల్ మెంబర్లు

పి.అనూప్‌కుమార్ ఎ.రవీంద్రబాబు పి.ఆనంద్‌కుమార్
వి.హేమంత్‌కుమార్ జి.సాల్మన్ కె.దాసు
ఎన్.విక్టర్ జోసెఫ్ టి.లూథర్ వి.జోసెఫ్ కెనెడీ

# క్రైస్తవ కుటుంబంలో పిల్లల పెంపకం

పట్టణం అయినా, పల్లెఅయినా, మన దేశంలో పిల్లల్ని తిట్టడం, కొట్టడం, దూషించడం, అన్యాయం చేయడం, దురాచారం చేయడం, మొదలగునివి చాలా మామూలుగా జరిగిపోతూవుంటాయి. ఇవన్నీ చేసేది స్వంత తల్లిదండ్రులు, బంధువులు, టీచర్లు, పెద్దలే.

రోజంతా కష్టపడి నీరసం, బలహీనత, ఆకలి, కోపం, విచారం, చిరాకు, మొదలగు వాటితో తల్లిదండ్రులు యింటికి వస్తారు. వీటన్నింటిని మనం మన పిల్లల మీద చూపిస్తూ తృప్తి పడుతూ వుంటాము.

కోపంలో వున్నపుడు పిల్లల్ని తిట్టడం, కొట్టడంలాంటివి చేయకూడదు. ఆమాట కొస్తే, కోపంలో వున్నపుడు అసలు ఏ పనీ చేయకూడదు. పిల్లలు చెప్పే మాటలు, తల్లిదండ్రులు వినడం అలవాటు చేసుకోవాలి. అపుడే పిల్లల మనసు మనకు అర్థం అవుతుంది. పిల్లలు మీతో మాట్లాడుతున్నపుడు మీరే వినకపోతే ఏమవుతుందో ఆలోచించండి. టీచర్లుగాని, తల్లిదండ్రులుగాని, పిల్లల్ని కొట్టడం వల్లే బాగా చదివేస్తారని అనుకోవడం ఏమీ తెలివిగల పనికాదు. కొంతమంది వారి పిల్లల మీద వివరీతమైన ఒత్తిడి కలుగజేస్తారు. 9,10,11,12 తరగతులు చదివే బిడ్డలు ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకోవడం మీరు గమనించడం లేదా. తల్లిదండ్రులు వారి పిల్లలకు ప్రేమ పూర్వకమైన, క్షేమకరమైన గృహాన్ని చూపించకపోతే వారికి భవిష్యత్తు వుండదు. భయంలేకుండా, క్షేమంగా జీవించడానికి తల్లిదండ్రులు, టీచర్లు పాటుబడకపోతే ఈతరం భవిష్యత్తు ఎలా వుంటుందో ఊహించలేము.

పిల్లల విషయంలో అక్రమం, బలత్కారం, భంగపాటు, ఉల్లంఘున మొదలగునవి జరుగుతున్నాయని తెలిసినపుడు వాటిని నిర్లక్ష్యం చేయడంవల్ల పరిస్థితులు చేయిజారిపోతాయని తెలుసుకోవాలి. అపుడు పిల్లలు దిక్కుమాలిన, దిక్కులేని, అనాధల్లా, దౌర్భాగ్యస్థితిలో కృంగిన జీవితానికి అలవాటైపోతారు. జీవితాన్ని భయం ఆవరిస్తుంది. చిన్నవయస్సులోనే భయంకరంగా గాయపడి, చిన్నారి వయసుకు సంబంధించిన ఆనందాన్ని కోల్పోతారు. ఎవరిమీదనో వున్న కోపాన్ని పిల్లల మీద చూపించడంవల్ల తప్పంతా నాదేనేమోనని హృదయంలో కృంగిపోవడం జరుగుతుంది గాని తప్పు తల్లిదండ్రులది, టీచర్లది, పెద్దలది అని వారికి తెలియదు. ఈ విధమైన పరిస్థితుల్లో పిల్లలు నిద్రలోనే మూత్రవిసర్జన చేయడం, నిద్ర సరిగా పట్టకపోవడం, అంతా తారుమారుగా కనబడడం మొ॥ జరుగుతాయి. చదువు సరిగా జరుగదు. యితర పిల్లల నుండి అవమానం పొందవలసివస్తుంది. తల్లిదండ్రుల్ని, టీచర్లను, పెద్దలను, అసహ్యించుకునే స్థితికి దిగజారిపోతారు.

ఈ నిస్సంతోష చిన్నారి బాల్యం యింతటితోనే ఆగిపోదు. ఏ యింటిలో అయితే పైన చెప్పినవి జరగడం పిల్లలు చూసి అనుభవిస్తారో, ఆ పిల్లలు అదే పరిస్థితుల్ని యితరుల జీవితంలో కల్పించడానికి తయారవుతారు. ఆత్మహత్యలు చేసుకుంటారు, హత్యలు చేస్తారు. మనుషులుమీద తిరగబడటం, మత్తు పదార్థాలు వాడడం, సిగరెట్లు కాల్చడం, మొ॥ చేయడం మొదలుపెడతారు.

జీవితం ప్రశస్తమైనది. మీరు మీ బిడ్డలు ఎలా తయారవ్వాలనుకుంటున్నారో ఆ విధమైన పరిస్థితులు కల్పించాలి. ఓపిక వుండాలి. వాళ్ళకున్న శక్తి సామర్థ్యాలు ఎంత వరకో అంతవరకే మీరు ఆశించండి. ఫస్ట్‌క్లాస్ వచ్చినపుడు మాత్రమేకాదు. వారు కష్టపడి చదువుతున్నందుకే వారిని అభినందించడం నేర్చుకోవాలి. వాళ్ళు చేయలేనివి చేయమని బలవంతం చేయవద్దు. వాళ్ళకు కావలసింది. మీ చిరాకు, కోపం కాదు. మీ ప్రోత్సాహం కావాలి. మన పిల్లల్లో అందరికీ కొన్ని వరాలు, ప్రజ్ఞ, సామర్థ్యం, వుంటుంది. అవి మనం తెలుసుకోవాలి. వాటిలోనే వారుపైకి రావడానికి మనం సహాయం చేయాలి.

క్లాస్‌లో ఫస్ట్‌క్లాస్ రావాలని ఒత్తిడి తేవొద్దు. పోటీలో ఎంతోమంది వుంటారుగాని బహుమతి వచ్చేది ముగ్గురికే కదా! ఆ మూడింటిలో ఏదో ఒకటి గెలుచుకోవాలని ఆశించవద్దు. చదువే సమస్తం కాదు, మరొకరితో మీ బిడ్డను పోల్చవద్దు.

ప్రతీబిడ్డ వేరుగా వుంటుంది. కాని బిడ్డలనందర్ని సమానంగా చూసుకోవాలి. ఒకరినెక్కువగా ప్రేమించవద్దు. ఒకరిని మరొకరితో పోల్చవద్దు. ఎలాంటి చదువు చదవాలో, ఏమి సబ్జెక్టులు తీసుకోవాలో పిల్లలతో చర్చించి చేయడం తెలివిగల పని. అలాగే చదువైన తర్వాత ఉద్యోగం గురించి కూడా వారికిష్టంలేని వుద్యోగం చేయమని బలవంతం చేయవద్దు.

పిల్లలు తప్పు చేసినపుడు శిక్షించడం కంటే, మంచి చేసినపుడు అభినందించడం వల్ల ఎక్కువ ఫలితం వుంటుంది., మీ బిడ్డలు ఏం చేయాలో చేయవలసినపుడు వారు దాన్ని సుళువుగా, మీ సహాయం లేకుండా చేయగలరు. సామెతలు 22.6. *"బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము. వాడు పెద్దవాడైనపుడు (వృద్ధుడైనపుడు) దానినుండి తొలగిపోడు."* తల్లిదండ్రులు 15: 1,2,4. వచనాలు చదవండి.

బిడ్డల్ని పెంచేవారు కొన్ని మాటలు ఎప్పుడూ చెప్పకూడదు. నీవు మూర్ఖుడివి, ఎందుకు పనకిరావు, అసలు నీవు పుట్టకుండా వుంటే బాగుండేది. నిన్ను నేను కనిన రోజంటే నాకు చాలా అసహ్యం, యింత పనికిమాలిన వెధవ వనుకోలేదు. ఇడియట్, సైతాను, రాక్షసి , గాడిద, బుద్ధిహీనుడా, నీవంటే నాకు చాలా అసహ్యం. నీ తోలుతీస్తాను. నిన్ను చంపుతాను, యింక బండబూతులు మొ॥ మాటలు బిడ్డల మానసిక జీవితంపై చాలా పెద్ద దెబ్బతీస్తాయి. యిటువంటి నాశనకరమైన మాటలు బిడ్డల వ్యక్తిగత గౌరవాన్ని కూల్చేస్తారు. ఒక్కసారి తన మీద తనకున్న గౌరవం పోతే, దాన్ని తిరిగి సంపాదించుకోడం చాలా కష్టం. ఇంకా నేను వీరికి అవసరంలేదు కాబోలు అనుకొని యింట్లో వారిమీద అసహ్యాన్ని పెంచుకుని, ప్రతీదానికి ప్రతివారిమీద ఎదురు తిరగడం మొదలెడతారు. బిడ్డలు ప్రశస్తమైన బహుమానాలు వారిని బహు జాగ్రత్తగా, ప్రేమాభిమానాలతో, ఎంతో ప్రార్థనతో పెంచవలసియున్నది.



చాలా మంది తల్లి తండ్రులకు సంరక్షకులకు-పిల్లల్ని శిక్షించాలన్నదే మనసులో వుండిపోయి, పిల్లల్ని రక్షించాలి, కాపాడాలన్న విషయాన్ని పూర్తిగా మర్చిపోతుంటారు. ద్వితి. 14.29 "తండ్రి లేనివారు ను" అనే మాటకు అర్థం కేవలం అనాధలే కాకుండా "కాపుదలలేని బిడ్డలు" అనే అర్థం కూడ వుంది. యోబు 31:17,18, మత్తయి 18:2-6 యాకోబు 1:27 చదవండి క్రైస్తవ విశ్వాసులు తమ స్వంత బిడ్డల్ని అపాయకరమైన వాతావరణం నుండి కాపాడడమే కాకుండా, వారి చుట్టు నున్న అనాధల్ని, రక్షణలేని బిడ్డల్ని కూడా ఆదరించవలసి యున్నది.

– సైమన్ డేనీ

"ఇది కడవరి గడియ" (1 యోహాను 2:18)

బిల్లీ గ్రెహెమ్ గారి

మనుమడు

**రెవ. విల్ గ్రెహెమ్**

వర్తమానికులుగా



రెవ. విల్‌గ్రెహెమ్



రెవ. ఫిన్నిమేత్యూస్

## నిరీక్షణ మహోత్సవములు

**19, 20, 21 జనవరి 2007 తేదీల్లో**
**(శుక్ర, శని, ఆది) ప్రతిరోజూ సా. 6.00 గం॥లకు**
**గురజాడ కళాక్షేత్రం, సిరిపురం, విశాఖపట్నం**

చైర్మన్ :
**మిస్టర్ రోలెండు విలియమ్స్**
ఫోన్: 2799017

Reaching People Touching Lives Since 1965
Alpha
INTERNATIONAL MINISTRIES

సంప్రదించండి :
**డా॥లూక్**
హోలీఫైర్ వర్షిప్/ జీసస్ హీల్స్,
ఎన్‌హెచ్-5, కె.ఆర్. కంచరపాలెం, విశాఖ-8
ఫోన్ : 0891-2558650, సెల్ : 9440156155

**డా॥ లూక్ ఆధ్వర్యంలో**
**2007 ఫిబ్రవరి 20,21,22 మరియు మే 11,12,13 తేదీలలో**
**సువార్త మహాసభలు జరుపబడును.**
పూర్తి వివరాలు తదుపరి సంచికలలో...

# బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ యు.పి.ఎఫ్. ఫౌండర్ & ప్రెసిడెంట్ వారిచే దేవుడు జరిగించిన ఆశ్చర్య కార్యములు

## మందిరాల ప్రతిష్ట

### న్యూ కవినెంట్ క్రైస్ట్ చర్చి , వేపగుంట

పొర్లుపాలెం, వేపగుంట, విశాఖపట్నం
2006 నవంబర్ 29 తేదీన ఉదయం 9.30 గం॥లకు
న్యూ కవినెంట్ క్రైస్ట్ చర్చి
మందిరాన్ని ప్రతిష్టించి, వాక్యోనదేశం చేసిన బిషప్, డా॥ కె. జాన్‌పీటర్

ఊరికి ఆశ్చర్యకరరీతిగా నిర్మాణం గావించుకున్న మందిరం కాపరి ఎస్.కె.ఖాదర్‌వలీకి ప్రభువునందు ఎంతో బాధ్యత పెంచిందనుటలో సందేహమక్కరలేదు. మందిరానికి తగ్గట్టుగానే ప్రారంభోత్సవ వేడుక ఘనంగా జరిపి ఊరివారందరిని పిలిచిన కాపరి ఎంతైనా అభినంద నీయులు. మందిరాన్ని ప్రతిష్టించి వాక్యోపదేశం చేసి కాపరిని బలపరచిన డా॥కె.జాన్‌పీటర్, యు.పి.ఎఫ్. విశాఖ ఫౌండర్ & ప్రెసిడెంట్‌గా క్రైస్తవులకు సుపరిచితులే. ఆంధ్రాప్రాంతాలలోగల అనేక ఫెలోషిప్‌లు మరియు మిషనరీలకు తన సేవల ద్వారా సేవంటే ఇలా ఉండాలి అని నిరూపిస్తున్నారని ప్రతిష్టాపనకు వచ్చిన ఇతర ప్రాంత సేవకులు పరిసర ప్రాంతవాసులు అనుకుంటున్నారు.

### క్రీస్తు రక్షణ సువార్త కూటములు, అనకాపల్లి



డిసెంబర్ 5,6,7, ఎన్‌టిఆర్ స్టేడియం నందు అత్యద్భుతంగా, అనకాపల్లి క్రైస్తవులు ఆశ్చర్యచకితులైన విధంగా ఘనంగా జరిగిన క్రీస్తు రక్షణ సువార్త కూటములు.

అనకాపల్లి క్రైస్తవులకు కన్నులపండుగగా, హృదయం నిండుగా, మెండుగా క్రీస్తు సువార్త అందించిన బిషప్ డా॥ జాన్‌పీటర్, యుపిఎఫ్, ఫౌండర్ & ప్రెసిడెంట్ మూడురోజులు సాయంకాలం చల్లపూట వరుసగా విశ్వాసులకు తండ్రి అబ్రాహామును గూర్చి మొదటిరోజు, ఇస్సాకును గూర్చి రెండవ రోజు, యాకోబును గూర్చి మూడవరోజు తెలియజేసి క్రైస్తవులను డా॥కె.జాన్‌పీటర్ బలపరిచారు. అనకాపల్లి పరిసర ప్రాంతాల క్రైస్తవులతోను, వారిని చూచి జరుగుచున్న ఏర్పాట్లను చూచి అనకాపల్లి వాసులనేకులతో సభాప్రాంగణమంతా నిండుకుంది. మా ప్రాంతానికి రాజకీయ ప్రసిద్ధులొచ్చినపుడు కూడా ఇంతటి జనసమూహాన్ని చూడలేదని అచ్చటున్న వారందరును అనుకుంటున్నారు. ఏర్పాట్లు అంత చక్కగా, ఘనంగా, చేసిన యుపిఎఫ్ సభ్యులు, కార్యక్రమ కన్వీనర్ సి. హెచ్.సొలొమాన్ రాజు వారి సహజత దేవుని పనివారు ఎంతైనా అభినందనీయులు. మహాకార్యక్రమం గనుక చిన్న చిన్న లోటుపాట్లుండుట ఏమంత పరిగణించతగిందికాదు. బిషప్, కె.జాన్‌పీటర్ ఆధ్వర్యంలో యుపిఎఫ్ వారు ఇటువంటి కార్యక్రమాలనేకం చేసి ప్రభువును మహిమ పర్చాలని, వారితోపాటు కార్యక్రమంలో పాలు పంచుకున్న వారందరిని ప్రభువు మెండైన దీవెనలతో ఘనపర్చాలని ప్రార్థిద్దాం..

సుమారు 200 మంది యుపిఎఫ్ యూత్ క్వయర్ వారు ప్రత్యేక స్టేజిపై పాటలు పాడి ప్రభువును మహిమపర్చుట అక్కడున్న వారికి ఆశ్చర్యకారణమైందంటున్నారు.

### యేసు ప్రేమాలయం, విజయనగరం



2006 డిశెంబరు 1 తేదీన అంబటిసత్రం, జంక్షన్, విజయనగరం నందు
యేసు ప్రేమాలయం ప్రతిష్టించి, వాక్యోపదేశం చేసిన బిషప్ డా॥ కె.జాన్‌పీటర్, యుపిఎఫ్ ఫౌండర్ & ప్రెసిడెంట్

స్వతంత్ర్య ప్రతిపత్తిగల చర్చిలలో విజయ నగరానికే మకుటాయమానంగా నిర్మించబడి ప్రతిష్టించిన చర్చి ఇదేనని వచ్చిన విశ్వాసులు, కాపరులు, సంఘాలలో గల పెద్దలు మరియు పరిసర ప్రాంత వాసులలో గల క్రైస్తవులు చెప్పుకుంటున్నారు. క్రీస్తునందు తనసేవకు, తనకున్న సువార్త భారానికి తగిన విధంగానే కాపరి అలజంగి రవికుమార్‌కు ప్రభువు డా॥కె.జాన్‌పీటర్ వారి సంస్థ ద్వారా కృప చూపించారని అందరినోటా విన్పించింది. మందిరం "విశ్వాసులకు తగినంతగా"" నిర్మాణం గావింపబడి, మందిరానికి ముందు కొంత స్థలం విడిచిపెట్టుట వలన సంఘ కార్యక్రమాలకు అనుకూలంగా ఉంటుంది. కాపరి రవికుమార్ స్థలాన్ని అలా విడిచిపెట్టుట ఆయన సంఘకార్యక్రమాల పట్ల గల అవగాహనను చెప్పకనే చెబుతుందని ఇట్టే చెప్పవచ్చు. ఇంకొంత ముందుకు చర్చిని కట్టవచ్చు గానీ, అనవసరమనుకున్నారో ఏమోమరి! దానివలన అనవసర ఖర్చులకు ఆయన దూరమని అనుకొనుటకు అవకాశమిచ్చింది. మందిరాన్ని చిన్నదిగా, చక్కగా నిర్మింపజేయించుకున్న ఆయన ఎంతైనా అభినందనీయులు. ఆయన తన సాక్ష్యం వినిపించునపుడు తన జీవితంలో ఎంతో నలిగిపోయినట్లు చెప్పారు. ఆయన కళ్ళు చెమర్చి దుఃఖాన్ని ఆపుకోలేక విలపించి, మరి సాక్ష్యం చెప్పలేక ముగించారు. నిజమే మరి గొంతుక, గుండె ఆర్ద్రతతో నిండిన ప్రోత్సాహపరుస్తూ వారి కష్టాలలో, దుఃఖసమయాలలో నేనున్నాను మనందరిని నడిపించే ప్రభువైన యేసుక్రీస్తు వారున్నారని ధైర్యం చెప్పు క్రైస్తవులైన బిషప్ డా॥ కె.జాన్‌పీటర్, యు.పి.ఎఫ్. విశాఖవారు ఎంతైనా అభినందనీయులు. అటువంటి వారందరికిని ఆదర్శప్రాయులనుట ఎంతైనా అతిశయోక్తికాదు.




బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ స్థాపించిన
యు.పి.ఎఫ్. వారి ఆధ్వర్యంలో
అత్యద్భుతంగా నిర్మించబడి ప్రతిష్టించబడుతున్న
కొండకర్లలోని 'ఆంధ్రా బాప్టిస్టు' ఆలయం
ప్రారంభోత్సవ విశేషాలు
తరువాయి సంచికలో...



Printed & Published and Edited, Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, Behind Durga Temple, Visakhapatnam-40, Andhrapradesh, Ph : 9849134647, Printed at Vinay Off-set Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam-16